పత్రికా ప్రకటన - 3

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 08.07.2014

స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు.

అపార్డ్‌లో మంగళవారం ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగ్‌రావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రేమాండ్ పీటర్, జిహెచ్ఎంసి కమీషనర్ సోమేష్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు కెవి.రమణాచారి, ఎకె.గోయల్, రామలక్ష్మణ్, తదితరులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రూపొందించాల్సిన ప్రణాళికలు, గ్రామాల సర్వతోముఖాభివృద్ధి, స్థానిక సంస్థల అధికారాలు, విధులు, బాధ్యతలు, సంక్షేమ పథకాల అమలులో లోపాలను సరిదిద్దటం, తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రభుత్వం తీసుకుచ్చే పథకాలు, విధానాలన్నీ క్షేత్ర స్థాయిలోనే అమలు కావాలి కాబట్టి స్థానిక సంస్థలను అన్ని విధాలుగా బలోపేతం చేయాలని నిర్ణయించారు. గ్రామ స్థాయిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరిని గ్రామ పంచాయతి పర్యవేక్షణ పరిధిలోకి తేవాలని కూడా ముఖ్యమంత్రి చెప్పారు. సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పిటిసిలు అంతా కలిసి 18 వేల మంది వుంటారని, వారందరిని సుశిక్షితులుగా చేయడానికి నిర్ణయించారు. హైదరాబాద్‌లోని అపార్డ్, ఎంసిఆర్ హెచ్ఆర్‌డి, ఎన్ఐఆర్‌డి, ఇతర సంస్థలలో మంచి శిక్షణనిప్పించాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలను ఎంపిడిఓలు సమన్వయపరిచేలా చొరవ చూపాలని చెప్పారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఎన్ఆర్ఇజిఎస్ తదితర పథకాలల్లో లోటుపాట్లు, అవినీతి, అక్రమాలపై కూడా విస్తృత చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో వున్న ప్రజాప్రతినిధులను చైతన్యవంతులను చేయాలని ప్రభుత్వ పథకాలలో అవినీతిని నిరోధించే కార్యకర్తలుగా ప్రజాప్రతినిధులు తయారు కావాలని ముఖ్యమంత్రి అకాక్షించారు.

---